


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


**ఆశా భోంస్లే కన్నుమూత**




సంపుటి : 14 | సంచిక : 106 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 15-04-2026 | పేజీలు :12 | వెల :03/-







# రెడ్ బుక్ సమాజ బాగు కోసమే: మంత్రి నారా లోకేశ్



- ఎన్టీఆర్, చంద్రబాబుల ఆశయ సాధనే మన మార్గమని తెలిపారు.
- రెడ్ బుక్ సమాజ బాగు కోసమేనని ధ్రువీకరించారు.
- ఎన్టీఆర్, చంద్రబాబుల ఆశయ సాధనే మన మార్గమని తెలిపారు.

# ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ రాజీనామా



- బీహార్ రాజకీయాల్లో కీలక మలుపు
- కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై నెలకొన్న ఉత్కంఠ
- ఏకంగా 10సార్లు ఆ పదవిని చేపట్టి, రికార్డు సృష్టించిన నితీష్

## లోక్‌సభ సీట్లు 850కు పెంపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 : దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే నియోజకవర్గాల పునర్విభజన బిల్లు త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ బిల్లు ప్రకారం ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లు 850కు పెరిగే అవకాశముందని సమాచారం.



## బాబాసాహెబ్ కు ప్రధాని మోదీ ఘన నివాళి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. 'ప్రేరణా స్థల్' వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోదీ పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు.



## ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడి ఫోన్

పశ్చిమాసియాలో తీవ్రతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. పరిస్థితులు, భారత్–అమెరికా ద్వైపాక్షిక సహకారం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం వీరి మధ్య చర్చ జరిగింది.



## అంబేద్కర్ విగ్రహం వద్ద కేటీఆర్ నిరసన

హైదరాబాద్, ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తీరాన ఉన్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ భవన్ నుంచి భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన ఆయనతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు,



ఎమ్మెల్సీలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానికి రేవంత్ బహిరంగ లేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 14 : లోక్‌సభ నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్ బిల్లులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు బహిరంగ లేఖ రాశారు. కీలక అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.



## కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టాం


హైదరాబాద్, ఏప్రిల్ 14 : రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు అసత్యాలతో



నిండివున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నైతిక హక్కు లేదని రామచందర్ రావు విమర్శించారు.

## అమరావతిలో క్వాంటం టెస్ట్ బెడ్స్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

భారత్‌లో తొలి క్వాంటం రెఫరెన్సు ఫెసిలిటీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ సహా వేర్వేరు క్వాంటం కంపెనీల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. భారత్‌లో తొలి క్వాంటం రెఫరెన్సు ఫెసిలిటీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రారంభించారు. నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ సహా వేర్వేరు క్వాంటం కంపెనీల ప్రతినిధులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాంటం నూతన అధ్యాయం ఏపీలో ఆవిష్కృతమైందన్నారు.



## ఒంగోలు డెయిరీని పునఃప్రారంభించేలా చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఒంగోలు డెయిరీని పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం జిల్లాకు చెందిన రైతులు



ఆయన్ను కలిసి సమస్యను వివరించారు. 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ దినకర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. సీఎం దృష్టికి తీసుకెళ్లి మేలు జరిగేలా చర్యలు తీసుకుంటానని దినకర్ చెప్పారు. ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. సదరు సంస్థలు సైతం డెయిరీని నడపలేని స్థితికి చేరుకున్నాయన్నారు.

## ధరలకు యుద్ధం పోటు

పశ్చిమాసియా ఉద్రిక్తతలు దేశం లో ఆహార వస్తువుల ధరలను పోటెత్తించాయి. ద్రవ్యోల్బణం మార్చి నెలలో 3.4 శాతానికి చేరింది. ద్రవ్యోల్బణం 3.4 శాతం జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) 2024 ఆధారిత సంవత్సరంగా రూపొందించిన కొత్త సిరీస్‌కు అనుగుణంగా ద్రవ్యోల్బణం గణాంకాలను సోమవారం విడుదల చేసింది. బంగారం, వెండి ఆభరణాలు, కొబ్బరి, టమాటా, కాలీఫ్లవర్ ధరలు పోటెత్తాయి. ఉల్లి, బంగాళాదుంప, వెల్లుల్లి, మినపప్పు, వేరుశనగ ధరలు మాత్రం తగ్గాయి.

## కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించిన సీఐ మరియు పోలీస్ సిబ్బంది**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీస్ అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శం: ఈ సందర్భంగా స్థానిక సీఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) మాట్లాడుతూ.. దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిన ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపనను గుర్తు చేసుకుంటూ, బాబాసాహెబ్ చూపిన మార్గంలో నడవడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. పాల్గొన్న అధికారులు: ఈ కార్యక్రమంలో 3 టౌన్ సీఐ గారితో పాటు, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జై భీమ్ నినాదాల మధ్య ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

## అంబేద్కర్ బాటలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**పాత కల్లూరులో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కల్లూరు అర్బన్ 33వ వార్డు పరిధిలోని పాత కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. సమానత్వమే అంబేద్కర్ ఆశయం: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా, పేద ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు సామాన్యులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఘనంగా వేడుకలు: ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, 33వ వార్డు కార్యకర్తలు మరియు అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో బాబాసాహెబ్ నినాదాలతో పరిసరాలు మారుమోగాయి.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గూడూరు,, పల్లె వెలుగు ఏప్రిల్ 14**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత 135 వ జయంతి ని పురస్కరించుకొని గూడూరు మండలం జులకల్లు గ్రామంలో గ్రామ పెద్దలు ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన కోడుమూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం సంధ్య విక్రమ్ కుమార్ మాట్లాడుతూ విశ్వ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి భారత రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన న్యాయవాది ఆర్థిక రాజకీయ సంఘాల సంస్కర్తగా అంటరానితనం నిర్మూలనకు పాటుపడ్డారని మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని సంధ్య విక్రమ్ కుమార్ కొనియాడారు అంబేద్కర్ గారి ఆశయా సాధన కోసం సమానత్వం కోసం ఆయన కల్పించిన హక్కులను మన ప్రాంత అభివృద్ధి కోసం మనమంతా కష్టపడాలని ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాకోబు ఆంజనేయులు చిన్న మల్లేష్ ఇశ్రాయేలు ఎల్ రఘురామిరెడ్డి వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ప్రస్తుత తరుణంలో రాజ్యాంగ విలువలపై దాడులు జరుగుతున్నాయని, వాటిని కాపాడుకోవడమే మనం అంబేద్కర్ కు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికే పరిమితం కాదని, భారతదేశ గతిని మార్చిన మహనీయుడని వారు స్పష్టం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్య, ఉపాధి కోసం ఆయన చూపిన బాటలో నడవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్సులు లక్ష్మీదేవి, భూమని శ్రీనివాసులు. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు డి శ్రీనివాసులు, వ్యవసాయ




కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సరోజమ్మ, గోస్పాడు మండల కార్యదర్శి జిలాని బాష, రవి, సిపిఐ కార్యకర్తలు మహిళా నాయకురాలు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు కోరల్లో చిక్కుకుంటే భవిష్యత్తు శూన్యం: గంజాయి బానిసలపై కర్నూలు పోలీసుల 'ఈగల్' కన్ను

**ఇద్దరు యువకులను డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించిన ఫోర్త్ టౌన్ పోలీసులు.**

**శిక్ష కంటే సంస్కరణే మిన్న.. తల్లిదండ్రుల సహకారంతో కీలక ముందడుగు.**

**ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశం: జిల్లాలో డ్రగ్స్ కనిపిస్తే ఉపేక్షించేది లేదు.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు 'ఈగల్' టీం మరియు ఫోర్త్ టౌన్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ సత్ఫలితాలను ఇస్తోంది. మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను మార్చే క్రమంలో పోలీసులు ఒక అడుగు ముందుకేసి, వారిని సంస్కరణ కేంద్రాలకు తరలిస్తున్నారు. ఆ ఇద్దరి భవిత కోసం.. పోలీసుల చొరవ కల్లూరు మండలం కస్తూరినగర్, వినాయక్ ఘాట్ సమీపంలోని సెంట్రల్ ప్లాజా వద్ద గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఇద్దరు యువకులపై పోలీసులు మానవత్వంతో స్పందించారు. ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు అందిన సమాచారం మేరకు, ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ సింహ, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, హెచ్‌సీ ఎలీసాలు తక్షణమే రంగంలోకి దిగారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, వారి తల్లిదండ్రులను ఒప్పించి తమిళనాడులోని కాట్పాడిలో ఉన్న 'న్యూ లైఫ్ కేర్ డీ-అడిక్షన్ సెంటర్'కు తరలించారు. తల్లిదండ్రులారా.. కళ్ళు తెరవండి! (సీఐ విక్రమ సింహ హెచ్చరిక) ఈ సందర్భంగా సీఐ విక్రమ సింహ గారు మాట్లాడుతూ పలు కీలక హెచ్చరికలు జారీ చేశారు: ఉద్యోగాలకు గండం: ఒక్కసారి చీఓూా చట్టం కింద కేసు నమోదైతే, జీవితాంతం ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని



గుర్తుంచుకోవాలి. లక్షణాలపై నిఘా: పిల్లల కళ్లు ఎర్రబడటం, ఆకస్మికంగా బరువు తగ్గడం, ఒంటరిగా గడపడం వంటి మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులు వెంటనే అప్రమత్తం కావాలి. కఠిన చర్యలు: గంజాయి పెంచినా, అమ్మినా, చివరికి పీల్చినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. సమాచారం ఇవ్వండి.. జిల్లాను కాపాడండి మీ పరిసరాల్లో ఎవరైనా మత్తుకు బానిసైనట్లు లేదా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. యువత మత్తుకు దూరంగా ఉండి, కర్నూలు జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని పిలుపునిచ్చారు.

# కేబీఆర్ బార్ హత్య కేసు: మరో ఇద్దరు నిందితుల అరెస్ట్

**-సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా శాంతిరాజు రెడ్డి, శ్రీకాంత్‌ల గుర్తింపు -హత్య కేసులో ఇప్పటికే ఐదుగురు రిమాండ్‌కు.. పోలీసుల గాలింపు ముమ్మరం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలోని రాగమయూరి కమర్షియల్ స్ట్రీట్ గల కేబీఆర్ బార్ వద్ద జరిగిన విద్యార్థి జాన్ వేస్లీ హత్య కేసులో పోలీసులు మరో కీలక ముందడుగు వేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అసలేం జరిగిందంటే? గత నెల మార్చి 25వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జాన్ వేస్లీ తన 15 మంది మిత్రులతో కలిసి కేబీఆర్ బార్‌కు వెళ్లారు. అక్కడ పాత మనస్పర్థల కారణంగా రాఘవేంద్ర మరియు అతని స్నేహితులతో గొడవ జరిగింది. మద్యం సేవించి బయటకు వచ్చిన తర్వాత, రాఘవేంద్ర వర్గీయులు జాన్ వేస్లీ, అతని స్నేహితులు ప్రవీణ్, నితీజ్ లపై ఇనుప పైపులు, చేతులతో విచక్షణారహితంగా దాడి చేశారు. నిందితుల దాడికి భయపడి వేస్లీ ప్రాణభయంతో హైవే వైపు పరుగులు తీయగా, నిందితులు అతన్ని వెంబడించారు. ఈ క్రమంలో హైవే దాటుతున్న వేస్లీని ఒక బోలెరో వాహనం బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన వేస్లీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సీసీటీవీ ఫుటేజ్ తో దొరికిపోయిన నిందితులు ఈ కేసును సవాల్‌గా తీసుకున్న డీఎస్పీ ఉపేంద్ర బాబు, ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహ, ఎస్సై చంద్రశేఖర్ బృందం



సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటికే మార్చి 31న ప్రధాన నిందితుడు రాఘవేంద్రతో పాటు శశిధర్, సందీప్, జితేంద్ర, వర్ధన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఈరోజు రాజీవ్ నగర్‌కు చెందిన శాంతిరాజు రెడ్డి, తులాసాపురానికి చెందిన శ్రీకాంత్‌లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.విచారణ ముమ్మరం ఈ ఘటనపై పోలీసులు సెక్షన్ మరియు అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ గొడవలో పాలుపంచుకున్న మరికొంత మందిని కూడా గుర్తించామని, త్వరలోనే వారందరినీ అరెస్ట్ చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. విద్యార్థి మృతికి కారణమైన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని డీఎస్పీ ఉపేంద్ర బాబు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వైసిపి నేతలు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా నంద్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్టేట్ సిఇసి నెంబర్ పీపీ నాగిరెడ్డి, వైసిపి ముఖ్య నేతలు కార్యకర్తలు నివాళులర్పించారు.. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గత వైసిపి ప్రభుత్వంలో పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అరాచకాలు చేస్తుందని వైసీపీ నేతలు వివరించారు.. ఈ కార్యక్రమంలో రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ పబ్లిక్ స్టీవింగ్ జాయింట్ సెక్రెటరీ బుల్లెద్దుల రవికుమార్, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికలా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, నంద్యాల జిల్లావైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసీపీ జిల్లా సెక్రెటరీ శివ నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి నంద్యాల జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ,జిల్లా వైసిపి ప్రచార విభాగం అధ్యక్షుడు రామ లక్ష్మయ్య మరియు వైసీపీ మాజీ కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ వేసిన పునాదులే దిక్సూచి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్





**పాత బస్టాండ్ వద్ద బాబాసాహెబ్ విగ్రహానికి ఎస్పీ ఘన నివాళి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కర్నూలు నగరంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ నగరంలోని పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆశయ సాధనే అసలైన గౌరవం: అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్యం నేడు ఇంత పటిష్టంగా ఉందంటే దానికి అంబేద్కర్ వేసిన రాజ్యాంగ పునాదులే కారణమని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న పోలీస్ అధికారులు: ఈ నివాళులర్పించే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో సీఐలు మధుసుధన్ రావు, మన్సురుద్దీన్, నాగరాజారావు, మారుతి శంకర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నినాదాలతో పాత బస్టాండ్ పరిసరాలు మార్మోగాయి.

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**భారత రాజ్యాంగ నిర్మాత, అందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**





భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, దేశానికి ఎన్నోసేవలు అందించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించినారు.సమాజంలో కుల, మత, లింగ వివక్షణ నిర్మూలనకు మరియు మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేసిన మహనీయుడని స్మరించుకోవడం చాలా సంతోషం అని తెలియజేశారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి తో పాటు దేశంలోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నతవర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్. అలాంటి మహనీయుడి జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని,సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో మహిళలకు సముచిత స్థానంను కల్పించిన విజ్ఞాన వేత్తన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడు , అలాగే యూనిఫామ్ సర్వీసులో ఉన్న మనం అందరం కూడా ఏలాంటి కుల, మత భేదాభిప్రాయాలు లేకుండా కలసి ఉండాలని డా.బిఆర్ అంబేద్కర్ రూపించిన మార్గంలో నడచి సమాజానికి, దేశానికి అవసరమైన సేవలు అందించాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా ,సూర్యమౌళి, రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, విజయ నారాయణ, ఆర్.ఎస్.ఐ లు స్పెషల్ పార్టీ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి తహశీల్దార్ శ్రీనివాసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగానికి పునాది వేసిన మహనీయుడని, సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ప్రభుత్వ అధికారులు అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రామ సంజీవరావు, సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహశీల్దార్ శేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాదు తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, సమాన హక్కుల కోసం ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

# బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి





**పాణ్యం, ఏప్రిల్ 14 పల్లె వెలుగు :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పాణ్యం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్సీ,ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు పిడతల దేవదానం,వెంకటాద్రి, ప్రతాప్ మాట్లాడుతూ అతిపెద్ద రాజ్యాంగాన్ని చైర్మన్ గా ఉండి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కాలనీ నుండి అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ప్రధాన వీధుల గుండా పాలాభిషేకం ఊరేగింపుతో పిల్లలు మహిళల,ప్రజా సంఘాల నాయకులు,ఉద్యోగులు అతనికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ బలహీనవర్గాలు రాజాధికారాన్ని సాధించినప్పుడే అతనికి ఘనమైన నివాళులు అని ప్రతి ఒక్కరు అతను ఇచ్చినటువంటి అవకాశాలను వినియోగించుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రంగా రమేష్,లాయర్ బాబు,ప్రభాకర్,శివకృష్ణ, ఖాదర్ బాషా, రాజేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 18000 పెంచాలి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 14**



నారాయణఖేడ్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం మున్సిపల్ కార్మికులు కనీస వేతనం 18000 పెంచాలని అన్నారు మున్సిపల్ ఎలక్షన్ జరిగితే రాజ్యాంగం ప్రకారమే జరుగుతాయని రాజ్యాంగం ప్రకారం పని విధానాలు నడుస్తున్నాయని నారాయణఖేడ్ పట్టణం అద్దంలా కనిపించేలా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వక కుటుంబం గడవక అనేక అవస్థలు పడుతూ కాలం గడుపుతున్నారని అన్నారు

## మాల మహానాడు ఆధ్వర్యంలో రోగులకు పాలు, బ్రేడ్లు, పండ్లు పంపిణి

మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న







ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 14

ఎమ్మిగనూరు పట్టణ ప్రభుత్వ హస్పటల్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న ప్రభుత్వ హస్పటల్ రోగులకు పాలు, బ్రేడ్లు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సిద్దాంతో ప్రతి ఒక్కరు పని చేయాలనీ, ఆయన కోరుకున్న ఆశయాలను సాదించాలని తెలిపారు. అంబేద్కర్ అనేక కష్టాలు పడి మన రాజ్యాంగం రాసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాయడం వల్ల మనం స్వేచ్చగా బ్రతుకుతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు మాల మహానాడు నాయకులు బుడుమెద్దుల రవి చంద్ర, నందవరం మండల అధ్యక్షులు పంపయ్య, అడ్వకేట్ ఎద్దుల. చెన్నయ్య, మాల సత్యన్న, మాల. కొండయ్య, గోనెగండ్ల నాయకులు మాల. మునిస్వామి, మాల. మధు వర్షిణి, బీసీ నాయకులు వడ్డే రాజు, సురేష్, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు అనీఫ్, జయన్న, మైనారిటీ నాయకులు అబ్దుల్లా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



పల్లె వెలుగు -డోన్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను డోన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. దేశంలో సమానత్వం, న్యాయం సామాజిక విలువల స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ఆయనేనని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి, భావి తరాలకు మార్గదర్శకుడిగా నిలిచారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. అంబేద్కర్ ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుని బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 14



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని హోలగుండ పోలీస్ స్టేషన్లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమానత్వం మరియు న్యాయం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ పేర్కొన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేడ్కర్: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి







పల్లె వెలుగు -ప్యాపిలి

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే తో పాటు డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి, చేతులెత్తి మొక్కి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాజ్యాంగమే మనందరికీ శ్రీరామరక్ష అని,కులమతాలకు అతీతంగా, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్కే దక్కుతుందని కొనియాడారు. "బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడు కూడా ఉన్నత పదవులను అధిరోహించగలుగు తున్నారని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడిచి, విద్యావంతులై సమాజంలో గౌరవప్రదమైన స్థానాలను సంపాదించుకోవాలని యువతకు సూచించారు. బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన అంబేద్కర్ స్ఫూర్తితో, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కోట్ల కుటుంబం ఎప్పుడూ దళిత, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. దళిత సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం 6 మంది జై బీమ్ నాయకులను ఎం ఏల్ఏ సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయం వెనుక భాగంలో గతంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవనం కొరకు10 సెంట ప్రభుత్వ స్థలం ఇచ్చిందని దాన్ని నిర్మించుటకు నిధులను మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.అదే విదంగా బస్టాండ్ ఆవరణ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యేకు మత్తు బాబా సాహెబ్ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, తాసిల్దార్ భారతి,టిశ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, ఖాజాపీర్,సీమ సుధాకర్ రెడ్డి,ఆర్ ఈ నాగరాజు, సుదర్శన్, మత్తు బాబా సాహెబ్, రాంమోహన్, నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, చల్లావీరా,దీపు,అక్బర్,వెంకటేష్,రమేష్,ఎస్కేవలి,మధు , డిష్ శ్రీను,ప్రతాపరెడ్డి, కోదండ,రాజారవి,కృష్ణయ్య, దామోదర్, మద్దిలేటి, ఆర్సీ మద్దిలేటి, బాల రంగన్న, మహేంద్ర, బాలకృష్ణ, రంగన్న, పరమేష్ పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ..రోడ్లు పై పారుతున్న మురుగు









మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని చాకలి పేట వద్ద డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో మురుగునీటి కాలువల్లో పారలేక రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంతా దుర్వాస వెదజల్లుతోందని గ్రామస్థులు వాపోతున్నారు.మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. స్పందనలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులు మాత్రం తమ కార్యాలయాలకు పరిమితమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులకు సమస్యలపై విన్న వించినా వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కూటమి ప్రభుత్వం రాగానే గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించింది. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిశుభ్రం చేయాలని, ప్రతి శనివారం స్వచ్ఛతే సేవ వంటి కార్యక్రమాలు నిర్వహి స్తోంది. అయినా అధికారులకి ఇలాంటి సమస్యలు కనిపించకపోవడం దారుణమని ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో అత్యాధునిక ల్యాబ్ ప్రారంభం

- ఆధునిక వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి టి.జి.భరత్
- రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం: ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజీ ఆవరణలో రూ. 66 లక్షల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వి.ఆర్.డి.ఎల్ ల్యాబ్ భవనాన్ని ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. అభివృద్ధి పథంలో కర్నూలు ఆసుపత్రి: ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ.. "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కొత్త సౌకర్యాలు: సి.ఎస్.ఆర్ నిధులతో ఆసుపత్రికి కొత్త వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాలను సమకూర్చుతున్నాం. నవీకరణ పనులు: ప్రమాదకరంగా ఉన్న 21 పాత భవనాల స్లాబ్లను పటిష్టం చేసే పనులు జరుగుతున్నాయి. నాలెడ్జ్ సెంటర్: విదేశాల్లో ఉన్న వైద్యుల సహకారంతో రూ. 50 కోట్లతో మెడికల్ కాలేజీలో అత్యాధునిక నాలెడ్జ్ సెంటర్, డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయబోతున్నాం. రికార్డు స్థాయిలో ఓపీ సేవలు - ఎంపీ బస్తిపాటి నాగరాజు: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. ఈ ఆసుపత్రికి కేవలం ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా తెలంగాణ నుంచి కూడా రోగులు వస్తుంటారని, రాష్ట్రంలోనే అత్యధిక ఓపీ నమోదయ్యే ఆసుపత్రి ఇదేనని పేర్కొన్నారు. మంత్రి సహకారంతో భూమి పూజ చేసిన ఆరు నెలల్లోనే ల్యాబ్ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన క్యాన్సర్ యూనిట్ను తిరిగి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. నర్సింగ్ విద్యార్థుల సౌకర్యార్థం ఎంపీ నిధులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మూడు నెలల్లో పూర్తిస్థాయి సేవలు: ల్యాబ్ ఇన్చార్జ్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ.. భవనాన్ని స్టెరిలైజ్ చేసి, భారీ యంత్రాలను అమర్చి మరో మూడు నెలల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు భవన నిర్మాణ వేగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్ హరి చరణ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు మరియు ఇతర వైద్య అధికారులు పాల్గొన్నారు.

# తలసేమియాతో పోరాడుతున్న చిన్నారికి 'ద్రోణాచలం సేవా సమితి' అండ

**లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన సి.ఐ. ఇంతియాజ్ బాషా**

**పల్లె వెలుగు -డోన్**

మానవత్వమే మతం అని నమ్మే ద్రోణాచలం సేవా సమితి మరోసారి తన ఉదారతను చాటుకుంది. తలసేమియా వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో ఉన్న డోన్ కొండపేటకు చెందిన చిన్నారి రఘువరన్ వైద్య ఖర్చుల నిమిత్తం సమితి సభ్యులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డోన్ టౌన్ సి.ఐ. ఇంతియాజ్ బాషా చేతుల మీదుగా బాధితుడి కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందజేశారు. కొండపేటకు చెందిన రామకృష్ణ అనే కూలీ కుమారుడు రఘువరన్ గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఈ చిన్నారికి ఆపరేషన్ నిమిత్తం సుమారు 34 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు ధ్రువీకరించారు. నిరుపేద కుటుంబం కావడంతో, రామకృష్ణ తనకున్న ఒక్కగానొక్క ఇంటిని అమ్మి చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ, భారీ ఖర్చు కావడంతో ద్రోణాచలం సేవా సమితిని ఆశ్రయించారు.(గతంలో పునర్వ్రిక వైద్య సహాయం కోసం దాతలు అందించిన నిధుల్లో మిగిలి ఉన్న లక్ష రూపాయలను, దాతల సూచన మేరకు రఘువరన్ ఆపరేషన్ కోసం కేటాయించాలని సమితి నిర్ణయించింది. ఈ మేరకు సి.ఐ. ఇంతియాజ్ బాషా ద్వారా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సి.ఐ. ఇంతియాజ్ బాషా మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ద్రోణాచలం సేవా సమితి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. చిన్నారి రఘువరన్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ. శరత్ కుమార్ రెడ్డి, ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా, తాహేర్ బాషా, రమణ మాస్టర్, షబ్బీర్, ఫోటోగ్రాఫర్ బాబా, సుధాకర్, దాదాహుసేన్, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలోలి భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగు,బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా॥ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నంద్యాల బొమ్మల సత్రం, మున్సిపల్ ఆఫీసులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మా ఘన నివాళులు అర్పించిన నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కులవివక్ష పై పోరాడి గుడిలోకి, బడిలోకి దళితులకు, ప్రవేశం కల్పించిన పోరాటయోధుడు, రాజ్యాంగ నిర్మాత, రచన దురంధరుడు, బహుముఖ ప్రజ్ఞా వంతుడు, న్యాయకోవిదుడు, బాబా సాహెబ్ అంబేద్కరి జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భారత దేశానికి, గొప్ప రాజ్యాంగము అందించిన మహోన్నత వ్యక్తిని కొంత మంది స్వార్థ పరులు రాజకీయ రంగులు పులిమి దళితులకే పరిమితం చేస్తున్నారని, అంబేద్కర్ అందరి నాయకుడని, అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలని పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ని బాలు యాదవ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన కీర్తిని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అన్ని ప్రజా సంఘాల నాయకులు అభిమానులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసరి చింతలయ్య నంద్యాల టౌన్ అధ్యక్షుడు , జిల్లా మాజీ కోశాధికారి ప్రసాద్, మైనార్టీ సీనియర్ నాయకులు హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు అబ్రహం, ఆనంద్ రావు, సలాం మొదలగు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు









**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని మహానంది సచివాలయంలోని గ్రామసభలో తహసిల్దార్ పి. రమాదేవి పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అలాగే బుక్కాపురం మజారా పుట్టుపల్లె గ్రామంలో మండల జనసేన పార్టీ నాయకులు మారెడ్డి రామయ్య,కాకర్ల శివ, చందులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినుపించుకున్నారు. అదే విధంగా గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1 వద్ద గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహ, వెంకటసుబ్బయ్య,రవికృష్ణలు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ..సామాన్య ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన గొప్ప దార్శనికుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశాన్ని ప్రేమించిన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. నేటి యువత ప్రపంచంలో తాము ఎవరికీ తక్కువ కాదనే ఆత్మవిశ్వాసంతో ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయం అంటే అధికారం మాత్రమే కాదని,అది సామాజిక మార్పుకు ఒక సాధనం అని అంబేద్కర్ నమ్మారు అని అన్నారు.ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈ రోజు సామాన్యుడు కూడా శాసనసభలకు, పార్లమెంటుకు వెళ్లగలుగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేశ్వరరావు, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి,పంచాయితీ కార్యదర్శులు నాగేంద్ర నాయక్, భాస్కర్, వీఆర్వో అక్బర్, జనసేన నాయకులు చక్రపాణి, మహేష్, రమేషు , తిరుపాల్, దేవరాజు, చందు,భాస్కర్, శివ,బాల ఓబులేసు. రాహుల్ ,భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన లయన్స్ క్లబ్, కళారాధన



**సామాజిక న్యాయ పోరాట యోధుడు డాక్టర్ అంబేద్కర్: డాక్టర్ రవి కృష్ణ**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పురపాలక కార్యాలయంలో మంత్రి ఫరూక్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం హర్షనీయం: డాక్టర్ రవి కృష్ణ.ఐఅంబేద్కర్ జీవితం నిరంతర స్ఫూర్తిదాయకం: లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు. మంగళవారం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా స్థానిక కళారాధన కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్, కళారాధన తరపున అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన మేధావి అని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. విద్యను అభ్యసించు, ఉద్యమించు, నిర్వహించు అని ఉద్యమ నినాదం ఇచ్చారని, కార్మికుల హక్కుల కోసం, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడానికి కృషి చేశారనీ,బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు కేవలం రాజ్యాంగం మాత్రమే ఇవ్వలేదు,ఆత్మగౌరవంతో తలెత్తుకుని బతికే ధైర్యం ఇచ్చారనీ, ఆయన కోరుకున్న సమ సమాజాన్ని నిర్మించడానికి మన వంతు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈరోజు నంద్యాల పట్టణ నడిబొడ్డులో పురపాలక కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం హర్షనీయమని, అంబేద్కర్ విగ్రహం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు మేడం చంద్రశేఖర్, రామయ్య, కళారాధన సభ్యులు నారాయణరెడ్డి, పృధ్వి, కార్యాలయ కార్యదర్శులు మధు, సూర్య పాల్గొన్నారు.

# హైజాకైన అబేత్కరిజం

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 (పల్లె వెలుగు ):**



నంద్యాల జిల్లా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సమరసతా సాంఘిక్ నిర్వహించి, అసలు సిసలైన అంబేత్కరిజాన్ని సమాజానికి పరిచయం చేశారు.శాఖా కార్యక్రమం తరువాత, జిల్లా కార్యవాహ వడ్ల వీరేంద్ర ఆద్వర్యంలో ప్రారంభమైన బౌద్దిక్ కార్యక్రమంలో విభాగ్ ఇతిహాస్ సంకలనా ప్రముఖ్ మన్నవ వేణుగోపాల్ బౌద్ధిక్ ప్రముఖ్ గా అంబేత్కర్ కాలం నాటి దేశ కాల పరిస్థితులను, వారు ఎదుర్కొన్న కుల వివక్షను, అవమానాలను కళ్ళకు కట్టారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ, సనాతన ధర్మానికీ, దేశానికి వ్యతిరేకంగా ప్రవర్తించలేదని, సంఘ్ కార్యక్రమాలను అతి దగ్గరగా పరిశీలించి హిందూ సమాజాన్ని నిట్టి నిలువుగా చీల్చే అంట రాని తనం ఆనవాళ్ళు కూడా లేని అసలు సిసలైన సమరసతను దర్శించి సంఘ్ స్ఫూర్థిని ప్రశంసించారు.ఆయన ఉదాత్త వ్యక్తిత్వాన్ని ఆయన నిర్వహించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను వివరించారు.విఘటన, విద్రోహకర, మతమౌఢ్యపు సంస్థలు మనువాద స్ఫూర్తిని వక్రీకరించి, దళితలను రక్షణ కవచంగా వాడుకుంటూ తమ మత మార్పిడి, దురాక్రమణ చర్యలకు అంబేద్కరిజాన్ని ఆయుధంగా వాడుకున్నారు.అంబేత్కర్ ఏనాడు దేశభక్తికి వ్యతిరేకంగా ప్రవర్తించలేదని వివిధ సందర్భాలలో ఆయన మాటలు తెలియ జేస్తాయి.బౌద్ధిక్ అనంతరం పథ సంచలనం చేస్తూ సమీప అంబేత్కర్ విగ్రహం దగ్గరకు చేరి ఆయనకు పుష్పమాలలర్పించి ఘనంగా నివాళులర్పించారు.సదరు కార్యక్రమంలో జిల్లా సంఘ్ చాలక్ చిలుకూరి శ్రీనివాస్, విభాగ్ సహా కార్యవాహ రామాంజనేయులు, సంఘ్ జ్యేష్ట కార్యకర్తలు, నంద్యాల జిల్లా సంఘ్ బాధ్యులు, స్వయం సేవకులు, బాల స్వయం సేవకులు పాల్గొని భారత్ మాతా కీ జై నినాదాలతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగించారు.

# విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 14 (పల్లె వెలుగు ):**



భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యం లో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సెయింట్ లూక్స్ అంధుల విద్యార్థిని విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు ఓ.వెంకటరాముడు, దాసి కనకరాజు , వీరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా విచ్చేసిన మాణిక్యారావు, రఘు రామ్ వీరిద్దరికి నా కృతజ్ఞతలు .భాను సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ దాతలు మానవత్వం తో ముందుకు వచ్చి సహాయం అందిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి భాను సొసైటీ ముందు ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులు వరప్రసాద్, అఖిల్, శ్వేత అనూష, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థకు అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివి






**ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తదనంతరం భారత రాజ్యాంగ ప్రియంబుల్ ను సామూహికంగా వాచనం చేశారు.ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ హాజీ రజా అహ్మద్ మాట్లాడుతూ భారత న్యాయవ్యవస్థకు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ న్యాయవాదులు జి.వి.దేశాయ్, ఎల్.కె.జీవన్ సింగ్, తబ్రేజ్, హ్.అంజినప్ప, జి.నాగేంద్ర, న్యాయవాదులు ఎ.రామంజి, హైదర్ భాషా, వీరన్న నాయుడు అంబేద్కర్ జీవిత విశేషాలు మరియు ఆయన చేసిన కృషిపై అద్భుతమైన ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ ఇ. రామంజనేయులు, ట్రెజరర్ కుమారి సుమంగళ, లైబ్రేరియన్ పూజారి ఈరన్న, రిప్రజెంటేటివ్ కె. అర్చనలతో పాటు న్యాయవాదులు తబ్రేజ్, విరూపాక్షి రెడ్డి, బాబు సాహెబ్, అ.లక్ష్మీనారాయణ , రాజారత్నం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమంగళ మరియు అర్చన న్యాయవాదులు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

# భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరిద్దాం.**

**వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు జయ మనోజ్ రెడ్డి.**







**ఆదోని (పల్లె వెలుగు):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదోని నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూలమాలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వై జయ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా దేశానికి న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అనే మహత్తర విలువలను అందించిన మహానుభావుడు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం ప్రతి భారతీయునికి స్ఫూర్తిగా నిలుస్తుంది. విద్య, సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం ఆయన చూపిన మార్గం ఈరోజు కూడా మనకు దిశానిర్దేశం చేస్తోంది. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తేనే సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ఆయన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ, సమాజంలో ప్రతి వర్గానికీ న్యాయం జరిగేలా కృషి చేయడం మనందరి బాధ్యత."ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, పట్టణ మరియు గ్రామీణ అనుబంధ విభాగ అధ్యక్షులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన అత్యవసరం









**భవన నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ అనుమతులు తప్పనిసరి.**
**అగ్నిమాపక వారోత్సవాల ద్వారా భద్రతపై చైతన్యం.**
**అప్రమత్తతతోనే ప్రాణఆస్తి నష్టం నివారణ.**
**గృహాల్లో విద్యుత్, గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు అవసరం. మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం టెక్కే మార్కెట్ యార్డ్‌లోని అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని అగ్నిమాపక దళ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ ప్రసాద్, సహాయ ఫైర్ అధికారి రఘునాథ్, రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఎన్సిసి అండ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ దృష్ట్యా అగ్నిమాపక భద్రతా నిబంధనలు పాటించడం తో పాటు, పరికరాల సరైన వినియోగంపై శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాల్లో మాక్ డ్రిల్స్ మరియు అవగాహన ర్యాలీలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించాలన్నారు. "అగ్ని ప్రమాదాలను ముందుగానే నివారించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా నగరాల్లో నిర్మాణమవుతున్న భారీ భవనాలకు అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, భవనం చుట్టూ ఫైర్ ఇంజన్ సులభంగా తిరిగేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్లు) ఏర్పాటు చేయడం కూడా తప్పనిసరి అన్నారు. అదేవిధంగా టపాకాయల గోదాములు నిర్వహించే వారు చట్టబద్ధమైన లైసెన్సులు కలిగి ఉన్నారా అనే అంశాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలైన బండి ఆత్మకూరు, మహానంది, శ్రీశైలం ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "సురక్షిత పాఠశాలలు – సురక్షిత ఆసుపత్రులు – అగ్ని ప్రమాదాలపై అప్రమత్తమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంట్లో విద్యుత్ వైర్లింగ్, గ్యాస్ స్టవ్ వినియోగం, సిలిండర్ నిర్వహణ వంటి అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, పిల్లలను అగ్గిపెట్టెలు, బాణసంచా వంటి ప్రమాదకర వస్తువుల నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఇటీవల ఏసీలు, ఫ్రిజ్‌లు పేలిపోవడం వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. సిలిండర్ వినియోగం అనంతరం రెగ్యులేటర్‌ను తప్పనిసరిగా ఆపడం, పరికరాలను సమయానికి సర్వీస్ చేయించడం వంటి సాధారణ జాగ్రత్తలు ప్రాణాలను రక్షించగలవని తెలిపారు. గతంలో నంద్యాల రూరల్ ప్రాంతంలో గ్యాస్ సిలిండర్ పేలి జరిగిన ప్రాణనష్టాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ అప్రమత్తత ఎంత ముఖ్యమో వివరించారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ చర్యలపై ప్రతినెల సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి సంస్థ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధునిక సాంకేతిక వ్యవస్థల ద్వారా ఉరుములు, పిడుగులు వంటి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు అందిస్తున్నదని తెలిపారు. ఈ సమాచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు జిల్లా యంత్రాంగం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు. అంతకుముందు అగ్ని బాపక శాఖ సేఫ్టీ పరికరాలను మంత్రి, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# విభజన చట్టం అమలులో ప్రభుత్వాలు ఘోర వైఫల్యం

**పోలవరం భారం, అమరావతి కలలతో రాయలసీమకు అన్యాయం . మే 31న నంద్యాలలో సిద్ధేశ్వరం అలుగు 10వ వార్షికోత్సవ బహిరంగ సభ. -రాయలసీమ సాగునీటి సాధన సమితి, రాయలసీమ ప్రజాసంఘాలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



రాయలసీమ ఉద్యమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 10 వ వార్షికోత్సవాన్ని మే 31, 2026న నంద్యాలలో ఘనంగా నిర్వహించాలని రాయలసీమ ప్రజాసంఘాలు నిర్ణయించాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాయలసీమకు కల్పించాల్సిన హక్కుల అమలు, అలాగే సిద్ధేశ్వరం అలుగు 10వ వార్షికోత్సవ కార్యక్రమాల రూపకల్పనపై చర్చించేందుకు మంగళవారం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కార్యాలయంలో నిర్వహించిన రాయలసీమ ప్రజాసంఘాల సమావేశంలో బొజ్జ దశరథ రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం2014 అమలులో రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన వరుస ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని తీవ్రంగా విమర్శించారు. అమరావతి రాజధాని కలల పేరుతో అభివృద్ధి అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవానికి ఆ రాజధాని కలలే రాష్ట్ర అభివృద్ధికి గుదిబండగా మారాయని ఆయన ఆక్షేపించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం 10 సంవత్సరాలు హైదరాబాద్‌ను సంయుక్త రాజధానిగా కొనసాగించాల్సిన పరిస్థితిని పక్కనపెట్టి, తొందరపడి అమరావతిపై దృష్టి కేంద్రీకరించడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని అన్నారు. కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును రాష్ట్రం భుజాన వేసుకుని ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసారని విమర్శించారు. ఈ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో రాయలసీమలో సాగునీటి రంగంతో పాటు అన్ని రంగాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. అంతేకాకుండా వరి పంటకు ప్రత్యామ్నాయంగా రాయలసీమలో పండిస్తున్న ఆరుతడి పంటలు మొక్కజొన్న, సెనగ, కంది, వేరుశనగ వంటి పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్షాలకు నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీలు అందించడంలోనూ నిర్లక్ష్యం చూపిందని, అలాగే అరటి, మామిడి, టమోటా వంటి ఉద్యానవన పంటలకు సరైన మద్దతు కల్పించలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం ఎత్తుకున్న రాజధాని కలలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర జిల్లాల అభివృద్ధిపైనా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇకనైనా అమరావతి మోజును పక్కనపెట్టి, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గుంతకల్లు రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, గాలేరునగరి, హంద్రీనీవా, వెలుగొండ వంటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. సిద్ధేశ్వరం అలుగు 10వ వార్షికోత్సవ కార్యక్రమాలను రాయలసీమ నాలుగు జిల్లాల ప్రధాన కేంద్రాల్లో ఏప్రిల్ చివరి వారంనుంచి మే 31 వరకు విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. మే 31న నంద్యాలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాయలసీమ అభివృద్ధిపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం నిర్ణయించింది. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 10 వ వార్షికోత్సవం సందర్భంగా మే 31 న నంద్యాలలో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతానికి రాయలసీమ ప్రజలు కార్యోన్ముఖులు కావాలనీ సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో రాయలసీమ ప్రజాసంఘాల నాయకులు రామ్ కుమార్, రామకృష్ణారెడ్డి, రత్నం, శేషాద్రి రెడ్డి, ఆకుమల రహీం, ఎంసీ కొండారెడ్డి, కాశీ విశ్వనాథ్, చంద్రశేఖర్ రెడ్డి, జానయ్య, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఎర్రం శంకర్ రెడ్డి, కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు అసదుల్లా తదితరులు హాజరయ్యారు.

# అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి









**నంద్యాలలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ. సమానత్వ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ మార్గమే ఆదర్శం. అంబేద్కర్ జయంతిని ఐక్యంగా జరుపుకోవాలి. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తదితరులు ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జయంతోత్సవ కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఆల్ఫోన్స్, అన్ని సంఘాల నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగుస్వామి, దండు వీరయ్య, డివియంసి సభ్యులు నాగభూషణం, డా. బాలస్వామి, కె. చిన్న వెంకటస్వామి, బాలునాయక్, వెంకటసుబ్బయ్య, త్యాగరాజన్, చెన్నమ్మ, లక్ష్మీ, శ్రీనివాసులు, రామచంద్రుడు, సుధాకర్, బాబురావు,శ్రీరాములు తదితరులు పాల్గొని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం గౌరవకరమని తెలిపారు. అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింతగా వ్యాప్తి చేయడానికి నంద్యాలలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ భవనం ద్వారా యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన సందేశం విస్తృతంగా వ్యాపిస్తుందని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ జయంతిని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఆయన ఆశయాలను గౌరవించాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గం అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెలలో బాబూ జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే మరియు భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిందని, ఆయన ప్రజల అభ్యున్నతి, దేశాభివృద్ధి, సమానత్వ సాధన కోసం చేసిన అపారమైన కృషి అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల మతాలకన్నా ప్రజా సంక్షేమమే ముఖ్యమనే సిద్ధాంతంతో ఆయన జీవితం నడిచిందని కొనియాడారు. అంబేద్కర్ చిన్నతనంలో ఎన్నో వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ, ఉన్నత విద్యను సాధించి గొప్ప స్థాయికి ఎదిగారని గుర్తుచేస్తూ, నేటి యువత కూడా విద్యను ఆయుధంగా తీసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకుని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. లా, ఎకనామిక్స్, ఫిలాసఫీ, సోషియాలజీ వంటి అనేక రంగాల్లో ఆయన విశిష్ట పాండిత్యం కలిగిన మహనీయుడని, పుస్తకాలు మరియు పత్రికల ద్వారా సమాజానికి దిశానిర్దేశం చేశారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో ఏడు అంబేద్కర్ గురుకులాలు, 38 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువుల పట్ల అంబేద్కర్ కి ఉన్న గౌరవం అపారమని, తన గురువు పేరునే తన పేరుగా పెట్టుకోవడం ద్వారా గురుభక్తిని చాటుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'పి4' కాన్సెప్ట్ ద్వారా పరస్పర సహకారం, సేవాభావం పెంపొందించి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. మనమందరం ఒకటిగా, టీమ్ స్పిరిట్‌తో పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలమని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ స్థాపనకు ఈ ప్రదేశాన్ని ప్రజలే స్వయంగా ఎంచుకోవడం ఆనందకరమని, మున్సిపల్ యంత్రాంగం సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణంపై మాట్లాడుతూ, ప్రస్తుత భవనం నాణ్యత తక్కువగా ఉండటంతో మరమ్మత్తులు చేపట్టామని, భవిష్యత్తులో పెద్ద సమావేశాలకు అనుకూలంగా కొత్త భవనం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. పీవీ నగర్‌లో కొంత భూమి అందుబాటులో ఉందని, ప్రజలు సూచించిన ప్రత్యామ్నాయ స్థలాలను రెవెన్యూ శాఖ ద్వారా పరిశీలించి, భూసేకరణ అనంతరం ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ అవసరాలను ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేయాలని సూచించారు. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, కమ్యూనిటీ అవసరాల కోసం ఎవరైనా ముందుకు వస్తే ప్రభుత్వం ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి, వివిధ సంఘాల నాయకులకు పంపిణీ చేశారు.
అంతకుముందు అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యక్రమం సందర్భంగా మంత్రి, కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అశయాల సాధనకు కృషి చేద్దాం

**తెలుగుదేశం పార్టీ శ్రేణులకు కృష్ణమ్మ పిలుపు.**






**ఆదోని (పల్లె వెలుగు):**

భారత రాజ్యాంగ నిర్మాణ డా,, బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను టిడిపి పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశంపార్టీ పార్టీ కార్యాలయం, కర్నూలు నందు పార్టీ ప్రధానకార్యదర్శి నాగరాజు యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డా,, సంజీవ్ కుమార్, ఆకెపోగు ప్రభాకర్, విక్రమ్ సింగ్, వై.నాగేశ్వరరావు యాదవ్, కె.వి. సుబ్బారెడ్డి, వహీద్ హుసేన్, తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. నాయకులు ముందుగా డా,, బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగినది.

## సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 14**

స్థానిక సిద్ధార్థ పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ చిదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు అంబేద్కర్ జీవిత విశేషాలు, ఆయన చేసిన సేవలు గురించి ఉపాధ్యాయులు వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని గుర్తుచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సంకల్పించారు.

## సమానత్వ సందేశంతో అంబేద్కర్ జయంతి వేడుకలు









**అంబేద్కర్ జయంతి వేడుకలు ఘన విజయం**

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా, పార్టీలకు అతీతంగా విజయవంతంగా పూర్తయ్యాయి. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలుసమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై నాయకులు భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ , టిడిపి యువనాయకుడు రాజేంద్ర గౌడ్ హాజరై ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఇందులో ప్రథమ బహుమతి రూ. 5,000ను ఈబీజీ గోవింద్ గౌడ్ గచేతుల మీదుగా ముల్లా మాయసారా అంజుమ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కో-కన్వీనర్ జాకీర్, సీనియర్ నాయకులు యరిస్వామి , మండల మైనారిటీ ప్రెసిడెంట్ ముల్లా మోయిన్ , బగోడి రాము , ముల్లా వాలి , వెంకటేష్, కురువ దర్గన్న , మల్లయ్య, నాగేంద్ర, రామాంజి తదితర కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతేకాకుండా, అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని నాయకులు పునరుద్ఘాటించారు.
ఈ వేడుకలు ఐక్యతకు ప్రతీకగా, అంబేద్కర్ ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచి ఘన విజయాన్ని సాధించాయి.

## విహెచ్పి లో భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 14**

మండల కేంద్రమైన నందవరం లో విశ్వహిందూ పరిషత్ ఖండా కార్యాలయం నందు భీంరామ్ రాంజీ అంబేద్కర్135 వ జయంతి నీ మంత్రాలయం ప్రఖండ కార్యదర్శి బెలగల్ జగదీష్, ఖండా కార్యదర్శి జింకల రవికుమార్ ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి దీప ప్రజ్వలనతో పూజల నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త గా ఉంటూ, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు. గాంధీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ భారతీయ సనాతన ధర్మ హిందువుగానే మరణించారన్నారు.భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అభినందనీయం. ఈ కార్యక్రమంలో తిరుపతి జప్త్రజూ జిల్లా వ్యవస్థా ప్రముఖ తోట ముక్కరన్న, ఉప్పరి రాము, వినోద్, పంపయ్య, బసవ, హేమంత్, చుక్క వీరేష్, దస్తగిరి, జిమకల గణేష్ , గడిగా వీరేష్, ఒంటెద్దు రాము, జింకల శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సుంకలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కోట్ల సుజాతమ్మ





**పల్లె వెలుగు - ప్యాపిలి**

మండల పరిధిలోని వెంగళంపల్లి గ్రామ సమీపాన వెలసిన సుంకలమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. విశేష పూజలు హారతి ఆలయానికి చేరుకున్న సుజాతమ్మ గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి శేషవస్త్రాంతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ ఆ తల్లి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భక్తిభావం పెంపొందడమే కాకుండా, గ్రామస్తుల మధ్య ఐకమత్యం పెరుగుతుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జయ సీలమ్మ,శంకర్,రాంబాబు,రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ గారులు డా.బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు పోతల రాజు, నారాయణ, ఆర్ ఎస్సైలు, ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఈవైఎఫ్ఐ

**లౌకిక భారతాన్ని, నవ సమాజాన్ని నిర్మించుకుందాం.**

**అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో.**




**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు స్థానిక మశీదిగిరి ప్రాంతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, యూత్ నాయకుడు లక్ష్మణ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు మోహన్,సతీష్ లు మాట్లాడుతూ మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఈ ప్రజాస్వామ్యానికి బలమైన పునాది మన రాజ్యాంగం. ఆ రాజ్యాంగం యొక్క ఆత్మ ఏమిటి అంటే లౌకిక వాదం, సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం.మన రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ ఒక గొప్ప సందేశం ఇచ్చారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనా, దాన్ని అమలు చేసే వాళ్లు మంచివాళ్లు కాకపోతే అది పనికిరాదు అని అంబేద్కర్ తెలిపారు.లౌకిక వాదం అంటే ఒకే మతాన్ని ప్రోత్సహించడం కాదు. అది అన్ని మతాలను, వర్గాలను సమానంగా గౌరవించడం. మన దేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన అన్ని మతాలు కలిసి జీవిస్తున్నాయి. మతము వ్యక్తిగత అంశంగా ఉండాలి ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు అని తెలిపారు. లౌకిక తత్వం మన బలం. మన వైవిధ్యం మన ఐక్యత. రాజరాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు స్వేచ్ఛగా మాట్లాడే హక్కు మత స్వేచ్ఛ సమాన హక్కులు జీవించే హక్కు . రాజ్యాంగం కేవలం పుస్తకం కాదు, అది ప్రజల జీవితాలను రక్షించే ఆయుధం. రాజ్యాంగం మన బాధ్యత ప్రతి పౌరుడిగా మతోన్మాదాన్ని తిరస్కరించాలి. రాజ్యాంగ విలువలను గౌరవించాలి ఐక్యతను కాపాడాలి మన దేశ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనమందరం ఒకటిగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు జమీరు చాంద్ నవీన్ రాఖి తదితరులు పాల్గొన్నారు.

## వెనకబడిన వర్గాలకు వెలుగునిచ్చిన మహోన్నత నేత







**ప్రగతిశీల సమాజాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి.**

**ఆదోనిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని నియోజకవర్గంలో, మాజీ శాసనసభ్యులు మరియు టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి, శ్రీనివాస్ భవన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలహారం వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు మాట్లాడుతూ “భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని మనం ఘనంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం. ఆయన చూపిన సమానత్వం, న్యాయం, స్వాభిమాన మార్గాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, సమాజంలో వెనుకబడిన వర్గాలకు వెలుగునిచ్చిన మహోన్నత వ్యక్తి. ఆయన ఆలోచనలు ఈ దేశానికి శాశ్వత ప్రేరణ. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తి బేధాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ ఎలాంటి అవకాశాలు లేని సమయంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారు.మిన్న జాతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడి, వారికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన వ్యక్తి



అంబేద్కర్ ప్రతి ఒక్కరూ విద్యతో చెఎతన్యాన్ని, సాధికారతను సాధిస్తారని ఆయన నినదించారు.నేడు అణగారిన వర్గాలు అనుభవిస్తున్న ఫలాలు ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగానికి రూపమిచ్చి అంబేద్కర్ తన మేధస్సుతో మదించి సమకూర్చినవే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**బీ.సీ.ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు.**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని డివిజన్ బీ.సీ.ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా బీ.సీ.నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు పి.సాయి బాబ, ఆదోని డివిజన్ ఉపాధ్యక్షులు, దేవిశెట్టి ప్రకాష్, ధనాపురం శేషన్న,కత్తి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. షేక్ షావలి, మాల మహానాడు నాయకులు కుంకునూరు వీరేష్, మరియు బీ.సీ.నాయకులు శ్రీనివాస్ భవన్ కూడలి నందు ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం నకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీమ్ రావ్ రాంజీ (డాక్టర్ బాబా సాహెబ్అంబేద్కర్)గా సుపరిచితుడు( 1891 ఏప్రిల్ 14–1956 డిసెంబర్ 6 ) ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు.అతను భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్. సి( డాక్టరేట్ ) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. సామాజిక న్యాయ, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా,అధ్యాపకుడిగా పనిచేశాడు తర్వాత భారతదేశ స్వాతంత్ర పత్రికలు ప్రచురణ, దళిత సామాజిక,రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1956లో తను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌరవ సలహాదారులు ఎం వీరభద్ర, జాయింట్ సెక్రెటరి ఆర్.రామకృష్ణ, టౌన్ ఆర్గనైజ్ సెక్రటరీ బి. మల్లేశ్వరప్ప టౌన్ గౌరవ సలహాదారులు బెస్త ప్రకాష్, జి.నల్లారెడ్డి, జాయింట్ సెక్రెటరీ పగడాల కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ కత్తి ప్రసాద్,దీపక్ కుమార్, దండు అయ్యాలప్ప సలకలకొండ ఆనంద్ , తోన్ పే తాయప్ప, బెస్త గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135వ జయంతి

**జై భీమ్ నినాదాలతో మార్మోగిన పోలకల్**

**అంబేద్కర్ ఆశయాలకు యువత అంకితం!”**

**పోలకల్‌లో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగాజరుపుకున్న**

**పోలకల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు**

**సి బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 14**

సి. బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా దీ. =. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోలకల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దన్న (సురేష్) అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.రాజశేఖర్ అంగడి నుంచి స్థానిక బస్టాండ్ వరకు యువత, గ్రామ ప్రజలు భారీ ర్యాలీగా పాల్గొని “జై భీమ్” నినాదాలతో ఊరంతా మార్మోగించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికిభారీ గజామల వేసి నివాళులు అర్పించారు.భారీ గజామాలలతో విగ్రహాన్ని అలంకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలకు ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ఎంపీపీ, మొయిన్స్ స్కూల్ హెచ్ఎం మునిస్వామి, టీడీపీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్, ఎంఆర్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్,



రాజశేఖర్, రాజు కుమార్, మహేష్ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కేక్ కటింగ్ చేసిన అతిధులు ఈ సందర్భంగా ఎస్ఐ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే ప్రజలకు అనేక హక్కులు లభిస్తున్నాయని అన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.మునిస్వామి మాట్లాడుతూ



“రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మతసామరస్యాన్ని రక్షించుకుందాం డ్రగ్స్ వద్దు, అంబేద్కర్ ముద్దు” అంటూ చైతన్య నినాదాలు ఇచ్చారు.మహేష్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్ గారి మేధస్సు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు.రాజేష్ మాట్లాడుతూ రాజ్యాంగం వల్లనే అణగారిన వర్గాలకు సమాన హక్కులు లభించాయని, దేశ అభివృద్ధికి అది ప్రధాన కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో యువరాజు, దేవరాజు, సురేష్ రాజు, వినయ్ కుమార్, సురేష్ రాముడు, అజిత్ కుమార్, హనుమతు ప్రభాకర్, బుజ్జి, గిడన్న, జిన్ను, దుబ్బన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్ తో మైనారిటీ యువతకు ఉజ్వల భవిష్యత్తు

**రూ. 2.75 కోట్లతో ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు,లైబ్రరీల ఆధునీకరణ రాష్ట్రంలో 36 కేంద్రాలకు 216 కంప్యూటర్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి శిక్షణ కేంద్రాల్లో కొత్త కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్ వేర్ ఏర్పాటు ఏఐ, సైబర్ నెట్ వర్క్, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి డిమాండ్ కోర్సులకు శిక్షణ**



**అమరావతి, ఏప్రిల్14. పల్లె వెలుగు:**

రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాల్లో రూ. 2.75 కోట్లు వ్యయంతో ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో కొత్త కంప్యూటర్లు, ఆధునిక సాఫ్ట్ వేర్ తో పాటు, లైబ్రరీల ఆధునికరణ చేపడుతున్నట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన రూ. 2.75 కోట్లు మొత్తం ప్రభుత్వం మంజూరు చేసి ఉర్దూ అకాడమీకి జమ చేయడం కూడా జరిగిందని మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని 36 కేంద్రాలలో 216 కొత్త కంప్యూటర్లు, కొత్త యూపీఎస్ లు, లేజర్ జెట్ ప్రింటర్లు, స్కానర్ లతోపాటు ఆధునిక సాఫ్ట్ వేర్ ఏర్పాటు, లైబ్రరీల ఆధునీకరణ చేపడుతున్నట్లు అయన తెలిపారు. ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి యువతకు కొత్త కోర్సులు నేర్పించబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ), సైబర్ నెట్ వర్కింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, జావా, పైతాన్, గ్రాఫిక్ డిజైనింగ్ లాంటి, దేశ విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షకులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇప్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. చంద్రబాబు విజన్ తో మైనారిటీ యువతకు ఉజ్వల భవిష్యత్తు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ తో మైనారిటీ యువతకు ఉజ్వల భవిష్యత్తు కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నదని మైనారిటీ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం, ఉర్దూ భాషాభివృద్ధికి సీఎం చంద్రబాబు పక్షపాతిగా వ్యవహరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. చంద్రబాబు సారధ్యంలోనే ఉర్దూ కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, లైబ్రరీల ఆధునీకరణ యువత భవిష్యత్తును అత్యున్నత స్థాయిలో మార్చబోతున్నదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం నవ్యాంధ్రలో 36 కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు, (65 మంది బోధన సిబ్బంది,25 మంది ఇతర సిబ్బందితో) మరియు 36 ఉర్దూ లైబ్రరీలను కాపాడుకుంటూ రావడం జరిగిందన్నారు. 2014-2019 లో ఉర్దూ అకాడమీకి ఏకంగా రూ. 160.62 కోట్లు నిధులు ను సీఎం చంద్రబాబు విడుదల చేశారని, ఈ నిధులతో శిక్షణ కేంద్రాలు అత్యాధునిక ల్యాబ్ లుగా మారి వేలాదిమంది నిరుద్యోగ యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణను అందిపుచ్చుకున్న యువత ఎంతోమంది దేశ విదేశాల్లోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ ఆర్థిక అభివృద్ధి వైపు అడుగులు వేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019-2024 లో ఉర్దూ శిక్షణ కేంద్రాలను, లైబ్రరీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఫరూక్ విమర్శించారు. బడ్జెట్ విడుదల చేయకపోవడంతో గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో శిక్షణ కార్యక్రమాలు నిలిచిపోయి, మౌలిక సదుపాయాలు దెబ్బతిని, మైనారిటీ యువత కలలు కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక బడ్జెట్ కేటాయిస్తూ రావడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ఉర్దూ శిక్షణ కేంద్రాలను పటిష్టం చేయడం, లైబ్రరీలను ఆధునికరించడం కోసం ప్రతి కేంద్రానికి 5 నుండి 6 కొత్త కంప్యూటర్లు, ప్రింటర్లు ఇతర మౌళిక సదుపాయాలు, ఆధునిక సాఫ్ట్ వేర్ ను ఏర్పాటుచేసి సరికొత్త హంగులతో పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపే, యువతకు ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగించే విధంగా శిక్షణ కోసం, లైబ్రరీల ఆధునికరణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను, ఉర్దూ లైబ్రరీలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిందిగా ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షుబ్లీ, డైరెక్టర్ గౌస్ పీర్ లకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.

# రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి: మంత్రి టీజీ భరత్





**కర్నూలులో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు**

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి, ఎంపీ, జేసీ**

**ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగమే మన రక్షణ కవచం: మంత్రి టీజీ భరత్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ అందించిన శక్తివంతమైన రాజ్యాంగం వల్లే దేశం నేడు సమస్యలు లేకుండా సుస్థిరంగా ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. “అంబేద్కర్ ఆనాడే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి గొప్ప సంస్థల్లో చదివి, బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేశారు. ఆయన సిద్ధాంతాలను అనుసరించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం“ అని పేర్కొన్నారు. నిరుద్యోగులకు వరం ‘జాబ్ మేళా‘: కర్నూలు జిల్లా అభివృద్ధిపై మంత్రి మాట్లాడుతూ.. ఓర్వకల్లులో పారిశ్రామిక పనులు వేగంగా జరుగుతున్నాయని, దీనివల్ల స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మౌర్య ఇన్ పర్నియా హాల్‌లో జాబ్ మేళా ఏర్పాటు చేశామని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజ్యాంగం వల్లే సామాన్యులకు అధికారం: ఎంపీ బస్తిపాటి నాగరాజు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. ఒక సామాన్య రైతు బిడ్డనైన తాను ఈరోజు ఎంపీగా మీ ముందు ఉన్నానంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు. దేశంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ఆయన రాజ్యాంగాన్ని మలిచారని కొనియాడారు. త్వరలో లోక్‌సభలో మహిళా బిల్లు (33% రిజర్వేషన్) రాబోతోందని, ఇది నవసమాజ స్థాపనలో కీలక మలుపు అని ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక విప్లవకారుడు అంబేద్కర్: జేసీ నూరుల్ ఖమర్ జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. నాటి సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్షను చదువు అనే ఆయుధంతో అంబేద్కర్ ఎదిరించారన్నారు. కేవలం రాజ్యాంగమే కాకుండా రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో, కార్మికులకు 8 గంటల పని దినాలు, మహిళలకు ప్రసూతి సెలవులు కల్పించడంలో ఆయన కృషి వెలకట్టలేనిదని గుర్తు చేశారు. పక్క దేశాల్లో సైనిక పాలన ఉన్నా, భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందంటే అది రాజ్యాంగ బలమేనని స్పష్టం చేశారు. అక్షరాస్యతలో జిల్లాను ముందుంచుదాం: గుడిసె కృష్ణమ్మ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుతం ఉన్న 57% అక్షరాస్యతను రాబోయే ఐదేళ్లలో 80%కి చేర్చడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువుకుంటేనే కుటుంబం బాగుపడుతుందని సూచించారు. పురస్కారాల ప్రదానం: అనంతరం వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి, ఇతర అతిథులు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు మరియు కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కురువ-కురుమల అభ్యున్నత కోసం కృషి చేస్తా

**కురుబలు రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలశీటే**

**తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం**

**రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**




**ఆదోని (పల్లె వెలుగు):**

రాష్ట్రంలో ఉన్న కురుమ,కురుబ కురువల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె లో రాష్ట్ర కురుబ సంఘం నూతనంగా ఎన్నికైన వారి సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తో పాటు స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ భాష, మరియు నూతనంగా ఎన్నికైన కురుబ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున హాజరయ్యారు. ఈ సమావేశం కురుబ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లె రెడ్డిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే షాజహాన్ భాషతో పాటు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కురుబల కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే షాజహాన్ మాట్లాడుతూ మదనపల్లిలో తన గెలుపు కోసం కృషిచేసిన కురుబలకు ఎప్పుడు కూడా తాను అండగా నిలుస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కురుబలకు ప్రత్యేక స్థానాలు కేటాయిస్తానని ఈ సమావేశంలో హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర కురుబ-కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కురుబలు ఆర్థికంగా, విద్య పరంగా, రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే కురుబలు అన్ని రంగాలలో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా కుల సంఘాలను అభివృద్ధి చేసుకుంటూ వెళ్తే రాజకీయాల్లో పైకి రావడం చాలా సులువు అని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కురుబలను గుర్తించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కులానికి పెద్దపీట వేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. కురుబలు అన్ని విధాలుగా ఎదగాలంటే అది తెలుగుదేశం తోనే సాధ్యమని, కురుబ కులస్థలంతా కూడా టిడిపికి కలిసి కట్టుగా రావాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కురుబలు ఒక తాటిపైకి వచ్చి కురుబ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికులుగా కృషి చేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కురుబాలను గుర్తించినందుకే మొదటిసారిగా ఎమ్మెల్యే గా గెలిచిన కుల ముద్దుబిడ్డ ఎస్.సవితమ్మ అక్కకు రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇవ్వడం, అలాగే మారుమూల గ్రామం నుండి వచ్చిన తనకు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ పదవి చంద్రబాబు నాయుడు ఇవ్వడం కురుబల పై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని పేర్కొన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేష్ కూడా తమకు ఎంతో అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారని, కావున ప్రతి ఒక్కరు కూడా టిడిపి పార్టీకి రుణపడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు గౌని లక్ష్మన్న, కాంతారావు, రఘునాథ్, కప్పల శ్రీరాములు, సదాశివ, గూడే శ్రీనివాసులు, ఆవుల కిష్టయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం

**బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు.**





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు 135వ అంబేత్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బేడా బుడగజంగాల అధికార ప్రతినిధి,38వ వార్డు వై.యస్.ఆర్. నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఆనాడు బడుగు బలహీన వర్గాలకోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించక పోయింటే ఈరోజు దళితకు సముచిత న్యాయం జరిగేది కాదు అని ఆయన అన్నారు. ఈనాడు దళితలకు ప్రాధాన్యత ఇస్తున్నారు అంటే అది కేవలం అంబేద్కర్ పుణ్యమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు దళితలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు.**







**ఆదోని (పల్లె వెలుగు):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. పేద, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి వారు అందించిన సేవలను స్మరించుకుందాం.కర్నూలు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగిన కార్యక్రమం లో జేసీ న్యూరల్ కమర్ కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త రామాంజనేయులు, టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ లు తో పాల్గొనడం జరిగింది.

# నల్లమల ఘాట్లో తప్పిన ప్రమాదం

**లారీ- బస్సు ఢీ..పలువురికి స్వల్ప గాయాలు**





**మహానంది, పల్లె వెలుగు**

నంద్యాల – గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల ఘాట్ రోడ్డు లోని దొరబావి వంతెన సమీపంలోని దిమ్మెల వద్ద లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం గిద్దలూరు నుంచి నంద్యాలకు వస్తున్న పల్లె వెలుగు బస్సు నంద్యాల నుంచి గిద్దలూరు కి వెళ్తున్న లారీ రోడ్డు క్రాస్ అయ్యేటప్పుడు ఢీకొన్నాయని ప్రయాణికులు తెలిపారు. ఆ సమయంలో ప్రహరీ గోడ అడ్డుగా నిలవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. దీంతో కొన్ని కిలోమీటర్ల వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ప్రయాణికులు, డ్రైవర్ల సహాయంతో వాహనాల రాకపోకలు యధావిధిగా సాగడంతో ఊపిరి పీల్చుకున్నారు. మూలమలుపులను గుర్తించే విధంగా సూచిక బోర్డులు లేకపోవడంతో, ఎక్కడ మూల మలుపులు ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారని ప్రయాణికులు, ప్రజలు వాపోతున్నారు. జిల్లా అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**దొర్నిపాడుఏప్రిల్ 14 పల్లె వెలుగు న్యూస్**



భారతరత్న అవార్డు గ్రహీతఅంబేద్కర్ 135వ జయంతి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన దొర్నిపాడు మాల మహానాడు అధ్యక్షుడు శాంపురి సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలు వేసినివాళులు అర్పించిన ఘనం నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పాదం శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ స్థితిగతులను న్యాయ, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు, ఆయననుఒక కులానికో మతానికో ఆపాదించడం సరికాదని ఆయన అన్నారు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు అంబేద్కర్ అన్నారు, అంబేద్కర్ అందరివాడనినేడు దేశం ముందుకు వెళుతుందంటే నాడు ఆయన ముందు చూపుతో రచించిన భారత రాజ్యాంగమే ఇందుకు నిదర్శనం అన్నారు మనమందరం అంబేద్కర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మనోహర్, లంబ ప్రతాప్, బండారు పీటర్, రామోజీ రమేష్ ,సాల్మన్, దత్తు, ఏసన్న ప్రభావతి, తదితర మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి











**రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడితే ఇక సమరమే**

**దళిత, క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించేలా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి ఎస్సీ బేడ,బుడగ జంగాలకు అడ్డుగా ఉన్న జీవో 144 ను తక్షణమే రద్దు చేయాలి**

**బుడగ జంగాల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం**

**డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ సభలో దళిత నేతలు ఉద్ఘాటన**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 14**

ప్రపంచ మేధావి, దళిత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని అయితే నేటి పాలకులు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఉల్లంఘిస్తూ... బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని, దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు అని గౌరవ "సుప్రీం కోర్టు" తీర్పు ఇవ్వడం సరికాదని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం దళిత,క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె. వి.పి.యస్) కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.దేవ సహాయం,జయంతి ఉత్సవ కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి. పరిగెల భాస్కర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో జయంతి ఉత్సవ కమిటి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ బేడ, బుడగ జంగాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు "డాక్టర్ ఎర్రకోట సంకుల మహాలింగప్ప బుడగ జంగం" అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 జయంతోత్సవ సభ వేలాది మందితో ఘనంగా జరిగింది. ఈ సభకు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసిసి) రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ సామాజికవేత్త డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు విశిష్ట అతిథిగా హాజరై డిమాండ్ల సాధనకు సంఘీభావం తెలియజేసి ప్రసంగించారు.ఈ సభలో వక్తలు ఆలోచన పూర్వకంగా, ఆవేశ పూర్వకంగా కూడిన ప్రసంగాలతో సభ మారు మోగింది. ముందుగా పట్టణంలోని ఎం.బి.చర్చి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ఎత్తున "నీలి ర్యాలీ" నిర్వహించారు. ఊరేగింపులో వందల సంఖ్యలో డప్పులతో "దరువు" వేయడంతో ఎమ్మిగనూరు పట్టణం డప్పుల మోతలతో దద్దరిల్లిపోయింది. అడుగడుగునా దళిత, గిరిజనులు బాణాసంచా పేలుస్తూ. యువకులు చేసిన కర్ర సాము విన్యాసాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని 9 అడుగుల నిలువెత్తు కాంస్య విగ్రహానికి గజమాలతో ఘన నివాళులర్పించారు. సభలో ప్రముఖ కళాకారులు వర్కూరు గ్రామానికి చెందిన కత్తి రంగన్న, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనెగండ్ల కరుణాకర్ ల ఆధ్వర్యంలో పాడిన పాటలు సభికులను ఆకట్టుకోవడం విశేషం. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మేకలుగా ఉన్నంతకాలం నిమ్న జాతులను బలిస్తూనే ఉంటారని హక్కుల సాధన కోసం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణ కోసం దళిత,గిరిజనులు సింహాలై గర్జించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల లో భాగమైన "మత స్వాతంత్ర్యపు హక్కు" ఆర్టికల్ 25–28 ప్రకారం భారతదేశ పౌరుడు ఎవరి ఇష్టానుసారం వారు ఏ మతాన్ని అయినా అనుసరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కు కల్పించిందన్నారు. మత స్వేచ్ఛను కుల హక్కులతో అనుసంధానం చేసి బంధించడం సరికాదని దుయ్యబట్టారు. దళిత, గిరిజనులు మతం మారినంత మాత్రాన సామాజికంగా ఎదుర్కొనే వివక్ష, అంటరానితనం పూర్తిగా తొలగి పోలేదని ఆవేదన చెందారు. దళిత, క్రైస్తవులపై సుప్రీంకోర్టు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగం విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందని పేర్కొన్నారు. కేంద్రం జోక్యం చేసుకొని సుప్రీం తీర్పు పునః సమీక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత, క్రైస్తవుల స్థితిగతులపై కేంద్ర ప్రభుత్వం నియమించిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ నేతృత్వంలోనే త్రిసభ్య కమిషన్ నివేదికను బహిర్గతపరిచాలని డిమాండ్ చేశారు.ఎస్సీ 59 ఉప కులాలలో ఒకరైన బేడ,బుడగ జంగాలకు విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అడ్డుగా ఉన్న జీవో 144 ను తక్షణమే రద్దు పరచి వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి వారి జీవితాలలో వెలుగులు నింపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన లోకూర్ జాతీయ కమిషన్, జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్, మోతిలాల్ బి నాయక్ ఏక సభ్య కమిషన్ , రిటైర్డ్ ఐఏఎస్ జెసి శర్మ, ఎస్సీ వర్గీకరణ పై నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిటి లు ఎస్సీ బేడ బుడగజంగాలు రాయలసీమ జిల్లాలలో ఉన్నారని ప్రభుత్వాలకు నివేదికలు సమర్పిస్తున్నప్పటికీ బేడ, బుడగ జంగాల పట్ల అలసత్వం ఎందుకు ప్రదర్శిస్తున్నారు అర్థం కావడం లేదని ఆవేదన చెందారు. బేడ, బుడగ జంగాలకు తీరని అన్యాయం జరిగితే గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ లు యం. సురేష్ వరప్రసాద్, మాల రాజా రమేష్,సభ్యులు రుద్రాక్షల పెద్దయ్య,టీచర్ ఎరుకల కృష్ణ, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యస్.రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని,కనకవీడు రాజు, బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, ఆం.ప్ర.వృత్తి చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల అంతోని, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, ఆం.ప్ర. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కరుణాకర్, కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు సో గనూరు సప్పోగు తిమ్మన్న, సీనియర్ దళిత నాయకులు , ముగతి నరసన్న, హాలహర్వి దుబ్బన్న, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక నాయకులు అల్వాల నాగరాజు, దళిత చర్మకారుల సంఘం నాయకులు సుమాల రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు, బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు రుద్రాక్షల బజారి, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, మాల దాసరి ఉద్యోగుల సంఘం నాయకులు యం.డి.శ్రీనివాసులు, సి.బెళ గల్ ఏ.పి.ఓ. జి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

# జనగణన 2027లో స్వీయ నమోదు – ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆన్‌లైన్‌లో సులభంగా జనగణన నమోదు - కలెక్టర్ పిలుపు. ద్వారా ఇంటి వద్దే జనగణన పూర్తి.**

**ఖచ్చితమైన డేటాతో సంక్షేమ పథకాల అమలు సాధ్యం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జనగణన 2027లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్–ఎన్యూమరేషన్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా రూపొందించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ముందుగా పోర్టల్‌లో నమోదు చేసుకుని, మొబైల్ నంబర్ ద్వారా ఓటిపి ధృవీకరణ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలు, నివాస సమాచారం, విద్య, ఉపాధి వంటి అంశాలను సరిగా నమోదు చేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒక మొబైల్ నంబర్ మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నమోదు పూర్తయిన తరువాత ఆప్షన్ ద్వారా వివరాలను ఒకసారి పరిశీలించి, చేయాలని తెలిపారు. నమోదు పూర్తైన వెంటనే 11 అంకెల ప్రత్యేక జనరేట్ అవుతుందని, దానిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురైతే, ప్రభుత్వ నియమించిన ఎన్యూమరేటర్లు ఇంటింటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. జిల్లాలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని



జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జనగణన ద్వారా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకు అవసరమైన ఖచ్చితమైన డేటా లభిస్తుందని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అయ్యవారి కోడూరులో నీటి కొరత

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 14 :





బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారి కోడూరు గ్రామంలో నీటి కొరత తలెత్తే ప్రమాదం ఉందని ఆ గ్రామ ప్రజలు మంగళవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మంచినీటికి సంబంధించి మూడు బోర్లు ఉన్నప్పటికీ భూగర్భ జలాలు తగ్గిపోతూ ఉండటం వల్ల నీళ్లు అంతంత మాత్రం గానే వస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో బి కోడూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి కొత్తపల్లి గ్రామం మీదుగా పైపులైన్ల ద్వారా గ్రామానికి నీటి సరఫరా జరుగుతూ ఉందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితం గ్రామంలో బోర్ల ద్వారా నీరు పుష్కలంగా వస్తూ ఉండటంతో బి కోడూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి ఏకోడూరు గ్రామానికి నీటి సరఫరాను నిలిపివేశారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో అంతంత మాత్రంగానే నీళ్లు వస్తున్నాయని, లీకులు ఎక్కువగా ఉండటంవల్ల నీటి కొరత ఏర్పడుతూ ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఫోర్ లైను రోడ్డు నిర్మాణం జరుగుతూ ఉందని, ఈ రోడ్డు నిర్మాణం జరిగితే బి కోడూరు నుండి ఏ కోడూరు గ్రామం వరకు ఉన్న పైపులైన్లు ఫోర్ లైన్ రోడ్డు కారణంగా పైపులైన్లు ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఈ విషయాన్ని గుర్తించి, పైపులైన్లు ధ్వంసం కాకుండా ఇతర మార్గం ద్వారా పైపులైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. భవిష్యత్తులో గ్రామంలో నీటి కొరత ఎక్కువైతే బి కోడూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఏ కోడూరు గ్రామానికి నీటి సరఫరా చేసుకొని అవకాశం ఉంటుందన్నారు. గ్రామంలో పైపులైన్లు లీకుల కారణంగా నీటి సరఫరా తక్కువగా జరుగుతూ ఉందని నాలుగు రోజు క్రితం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షుడు సంజీవరెడ్డి కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. లీకులపై చర్యలు తీసుకుంటున్నాం గ్రామంలో ఏర్పడిన లీకులపై చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి భార్గవి పేర్కొన్నారు. గ్రామంలో బోరు వద్ద లీకులు ఏర్పడడంతో రెండుసార్లు మరమ్మత్తు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. లీకులు వేయించిన ప్రతిసారి ఎవరో ఆకతాయిలు పైపులను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు దపాలుగా పైపులైన్లకు సంబంధించి లీకులకు మరమ్మతు చేశామని పేర్కొన్నారు. ఎవరో ఆకతాయిలు చేస్తున్న పనుల కారణంగా నేటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతూ ఉందని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని కార్యదర్శి భార్గవి వివరించారు.

# పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ జయంతి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 14:

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని మంగళవారం పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. ఏ ఎస్ ఐ లు మహబూబ్ బాషా అక్బర్ తోపాటు పోలీస్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం చేశారు. బడుగు బలహీన వర్గాల వారికి, వారి అభ్యున్నతి కొరకు అంబేద్కర్ చేసిన సేవలను పోలీసులు కొనియాడారు. ఇదిలా ఉండగా బండి ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో గాయత్రి, ఏ పీ డాక్టర్ వసుధా రెడ్డి, ఏవో శ్యామల, అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని సచివాలయాల్లో, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు.

# పెసర వాయి గ్రామ సచివాలయంలో గ్రామసభ, అంబేద్కర్ జయంతి వేడుకలు







స్పెషల్ ఆఫీసర్ వై. వీరశేఖర్..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో ముఖ్యఅతిథిగా గ్రామ టిడిపి నాయకురాలు బొడ్డు లక్ష్మీదేవి మరియు స్పెషల్ ఆఫీసర్ వీరశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మొదట డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు అనంతరము గ్రామసభలో నిర్వహించిన కార్యక్రమంలో ఎక్కడైనా మంచినీటి సమస్యలు తలెత్తకుండా తమ చర్యలు చేపట్టాలని అదేవిధంగా నీటిని పొదుపుగా వాడుకుంటే వేసవి సందర్భంగా వృధా చేయకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ కాలనీలలో ఉన్న మినరల్ వాటర్ సరిగాలేదని సమస్య తీసుకురావడం వలన వాటిని త్వరలోనే మరమ్మతులు చేపట్టి మంచినీటి సౌకర్యం అదేవిధంగా చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకురాలు రెండు లక్ష్మీదేవి స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ నాయక్ డిజిటల్ అసిస్టెంట్ జగదీష్ కుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర్ణ విలియం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హోళగుందలో క్షుద్ర పూజల కలకలం గ్రామంలో భయాందోళనలు

దర్గా వెనుక క్షుద్ర పూజలుడ బాధితుల్లో భయం, ఆగ్రహం

క్షుద్ర పూజల ఘటనతో హోళగుందలో ఉద్రిక్తత

ఫోటోలు పెట్టి క్షుద్ర పూజలు నిందితులపై చర్యలకు డిమాండ్

క్షుద్ర పూజల ఆరోపణలు పోలీసుల దర్యాప్తు ప్రారంభం

హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 14



హోళగుంద మండల కేంద్రంలో క్షుద్ర పూజల ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 3వ తేదీన సాయిబన్న దర్గా వెనుకభాగంలో 23 మంది వ్యక్తుల ఫోటోలు ఉంచి క్షుద్ర పూజలు నిర్వహించిన ఆనవాళ్లు బయటపడటంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.ఈ ఘటనపై బాధితులు వెంటనే స్పందించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం వెలుగులోకి రావడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం బాధితులు పత్రికా సమావేశం నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమపై కక్ష సాధింపునకు ఈ విధంగా క్షుద్ర పూజలు నిర్వహించడం దారుణమని, ఈ చర్యలు తమ కుటుంబ సభ్యులపై తీవ్ర మానసిక ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. భయంతో కొంతమంది కుటుంబ సభ్యులు మానసికంగా కృంగిపోతుండగా, మరికొందరు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా భావిస్తున్న మొహమ్మద్, వజీర్ అనే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని, గ్రామ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిని గ్రామ బహిష్కరణ చేయాలని కూడా గ్రామస్తులు కోరారు. గ్రామ చరిత్రలో ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదని, ఇది సామాజికంగా ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఎస్పీకి త్వరలో వినతి పత్రం అందజేసి న్యాయం కోరనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిందితులను గుర్తించి శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పత్రికా సమావేశంలో బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని, ఇటువంటి సంఘటనలు మళ్లీ చోటుచేసుకోకుండా కట్టడి చేయాలని వారు అధికారులను కోరారు.

# కర్నూలులో గుర్తుతెలియని వ్యక్తి మృతి: అంత్యక్రియలు నిర్వహించిన పోలీసులు

సద్గురు దత్త కృపాలయం సహకారంతో మానవత్వం చాటుకున్న ఏఎస్ఐ సోమశేఖర్





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) మెయిన్ గేటు సమీపంలో గల లక్ష్మీ లాక్ సెంటర్ పక్కన మంగళవారం ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 11 గంటల సమయంలో ఒక వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. మద్యం వ్యసనమే కారణమా? సమాచారం అందుకున్న వెంటనే టూ టౌన్ ఏఎస్ఐ సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికంగా విచారించగా, మృతుడు గత కొంతకాలంగా ఆ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ, మద్యం తాగి సంచరించేవాడని తెలిసింది. మృతుడికి సంబంధించిన బంధువులు గానీ, స్నేహితులు గానీ ఎవరూ లేరని ప్రాథమిక విచారణలో తేలింది. అతని మరణంపై నిర్ధారించారు. సంస్కారాలు: అనాథ శవంగా పడి ఉన్న సదరు వ్యక్తికి గౌరవప్రదమైన వీడ్కోలు పలికేందుకు పోలీసులు చొరవ తీసుకున్నారు. శ్రీ సద్గురు దత్త కృపాలయం స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో పోలీసు పంచనామా పూర్తి చేసిన అనంతరం, శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అనాథ శవానికి అంత్యక్రియలు జరిపించి మానవత్వం చాటుకున్న ఏఎస్ఐ సోమశేఖర్ బృందాన్ని స్థానికులు అభినందించారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో వేడుకలు





గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండలం భరత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకలను(భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి భారత్ గ్యాస్ నిర్వాహకులు కదిరికోట కిరణ్ కుమార్ తన ఆఫీసు కార్యాలయంలో సిబ్బందితో ఘనంగా నివాళు లర్పించారు.

# అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 14

నందవరం మండలంలో కనక వీడు గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 వ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, పంచాయతీ సెక్రెటరీ రామారావు, పురుషోత్తం డీలర్ దుబ్బన్న, రాము, ఈరన్న స్వామి, లక్ష్మన్న , రామన్న గౌడ్, నాగార్జున జీవన్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం: ఘనంగా 135వ జయంతి వేడుకలు

**శరీన్ నగర్, పాత కల్లూరులో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ నేతలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగరంలోని శరీన్ నగర్‌లో పాటు పాత కల్లూరులో అంబేద్కర్ విగ్రహాల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. సందడి మధ్య కేక్ కటింగ్: తొలుత శరీన్ నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా పాత కల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, బాబా సాహెబ్‌కు ఘన నివాళులర్పించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన బాటలో నడవడమే అసలైన గౌరవం: ఈ సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు యాదవ్ మరియు పాణ్యం నియోజకవర్గ కోఆర్డినేటర్ మద్దిలేటి రెడ్డి మాట్లాడుతూ.. "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదు, దేశ గతిని మార్చిన మహోన్నత శక్తి. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమానత్వం కోసం పనిచేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం" అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవితేజ, జిల్లా సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొట్టే చిన్నయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ రావు, కల్లూరు మండలం జనరల్ సెక్రెటరీలు నాగేంద్రుడు, రవి, కల్లూరు మండలం సెక్రెటరీ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# బి కోడూరులో తీరిన మంచినీటి కష్టాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 14 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న బి కోడూరు గ్రామంలో మంచినీటి కష్టాలు ఎట్టకేలకు తీరాయి. మంగళవారం గ్రామ సచివాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించిన అనంతరం స్పెషల్ ఆఫీసర్ గాయత్రి ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలో ఐదు సంవత్సరాలుగా ఆరో ప్లాంట్ మరమ్మతులకు నోచుకోక ప్రజలు మంచి నీటికి చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. బి కోడూరు గ్రామానికి సమీపంలో ఉన్న కొత్తపల్లి గ్రామానికి వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే పరిస్థితిలు నెలకొని ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం గ్రామంలో ఆరోఓ ప్లాంటును పునరుద్దించడం వల్ల నీటి కొరత సమస్య తీరిపోయిందని అన్నారు. బి కోడూరులో మెయిన్ రోడ్డు ఆక్రమణలకు గురి అయిందని ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవి కాలం కావడం వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరిగిందని చెప్పారు. ఇదిలా ఉండగా స్పెషల్ ఆఫీసర్లు అన్నం పురుషోత్తం, చంద్రమౌళి, అనూష, గాయత్రి తదితరులు వారికి కేటాయించిన గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహించారు.

# స్వాతంత్ర సమరయోధుడి భూ సమస్యను పరిష్కరించాలి

**కలెక్టర్‌కు విన్నవించిన ఆలయ ప్రధాన అర్చకులు.**

**పల్లె వెలుగు పాణ్యం.**





పాణ్యం మండలం అనుపూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు తెలుగు పిచ్చయ్యకు ప్రభుత్వం కేటాయించిన భూమి ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో ఆయన ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కొత్తూరు ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ కోరారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి ఆయన అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధులకు ఇచ్చిన భూమి సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్ కాకపోవడం విచారకరమన్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. "కలెక్టర్‌కు వేద ఆశీర్వచనం" అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం తరపున జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌లను కంపమల్ల నారాయణ శర్మ ఘనంగా సత్కరించారు. వారికి పూలమాలలు, శాలువాలు కప్పి, స్వామివారి ప్రతిమను, ప్రసాదాన్ని అందజేశారు. అధికారులకు కంకణ ధారణ చేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికారు.

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం: లారీ కింద పడి యువకుడి మృతి

**కల్లూరు వెళ్తుండగా వెనుక నుంచి ఢీకొట్టిన లారీ.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన 18 ఏళ్ల రాజేష్**





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



జాతీయ రహదారి 44పై మంగళవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. వేగంగా వచ్చిన లారీ స్కూటర్‌ను వెనుక నుంచి ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ప్రమాద వివరాలు: రాయచూరుకు చెందిన మోహన్ (52), రాజేష్ (18) అనే ఇద్దరు వ్యక్తులు కలిసి తమ బంధువుల ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి హాజరయ్యేందుకు యాక్టివా మోటార్ సైకిల్ (ఖాూ 36 ఎజ 6718) పై కల్లూరుకు బయలుదేరారు. సాయంత్రం సుమారు 6:10 గంటల సమయంలో వారు జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా, అదే దిశలో బెంగళూరు వైపు వెళ్తున్న ఒక లారీ వీరి వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. అక్కడికక్కడే మృతి: ప్రమాద తీవ్రతకు మోహన్, రాజేష్ ఇద్దరూ కిందపడిపోయారు. దురదృష్టవశాత్తూ లారీ చక్రాలు రాజేష్ తల పైనుంచి వెళ్లడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మోహన్‌కు తృటిలో ప్రాణాపాయం తప్పింది. పోలీసుల దర్యాప్తు: ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనంతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ ట్రాఫిక్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న లారీని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# నేరాల పట్ల అప్రమత్తతే రక్షణ: జోహరాపురంలో పోలీసుల అవగాహన సదస్సు

**పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ మరియు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించిన వన్ టౌన్ సీఐ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**






సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు మరియు బాలల రక్షణపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కర్నూలు వన్ టౌన్ సీఐ పేర్కొన్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోహరాపురం గ్రామంలో ప్రత్యేక బహిరంగ సభను నిర్వహించారు. కీలక అంశాలపై అవగాహన: ఈ సందర్భంగా సీఐ గారు ప్రజలను ఉద్దేశించి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు: సైబర్ నేరాలు: గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ లు చెప్పకూడదని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళా రక్షణ & పోక్సో: మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు: వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ఏదైనా ఆపద కలిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యగర్ ఉత్సవం ప్రారంభించిన ఎమ్మెల్యే చరిత రెడ్డి

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



గడివేముల మండలం చిందుకూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ఉత్సవ్ పథకాన్ని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారినప్పటికీ మన కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యగర్ సోలార్ విద్యుత్ నుంచి వచ్చే ఉత్పత్తి ఈ పథకాన్ని ప్రజలు సద్విని చేసుకోవడం వలన ప్రజలకు మంచి లాభదాయకంగా ఉంటుందని ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అత్యంత లావాదేకరంగా మంచి విధంగా ఉంటుందని తెలిపారు, గతంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఎంతో మభ్యపెట్టి విద్యుత్ చార్జీలను అనేక రకాలుగా పెంచి ఇబ్బంది పెట్టిన రకాలు ఎన్నో ఉన్నాయిర్పడిన తర్వాత విద్యుత్ చర్జనకు ప్రజలకు ఎటువంటి భారం లేకుండా అన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అనుసందనముతో కొనసాగుతున్న పరిపాలన ఎంతో లాభదాయకారంగా ఉంటుందని ప్రజలకు మేలు కలిగే విధంగా ఉందని తెలపడం జరిగింది, ఈ పథకం ద్వారా గృహాలకు సౌర విద్యుత్ సరఫరా చేసి, పేద ప్రజలకు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ప్రయోజనం కలిగించే ఈ కార్యక్రమం గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందినీ తెలపడం జరిగింది ఈ కార్యక్రమం మండల సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి ,టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అనసూయమ్మ,మాజీ జెడ్పిటిసి సభ్యులు సీతారాం రెడ్డి, మనం మార్కెట్ యాడ్ చైర్మన్ అంగజాల గీత యాదవ్, మండల అధికారులు ఒడ్డు లక్ష్మీదేవి సుభద్రమ్మ,, ఈశ్వర్ రెడ్డి జయన్న , కంది శ్రీనివాసులు షణ్ముఖ రెడ్డి రమణారెడ్డి,మండల టిడిపి నాయకులు కార్యకర్తలు,

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాత బస్టాండ్ వద్ద నివాళులర్పించిన బీఎస్పీ నాయకులు**

**పల్లె వెలుగు, కర్నూలు బ్యూరో**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి మరియు బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కర్నూలు నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్, సిటీ కన్వీనర్ సాదిక ఆలి, కోశాధికారి సాల్మన్, సీనియర్ మైనార్టీ నాయకులు సలీం, నాయకులు మధు, రమేష్, పవన్, విక్టర్, సామ్యూల్ మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com